క్లుప్తంగా

మల్లన్న బోనాల జాతర



కాటారం: మండలంలోని మద్రిపల్లిలో సోమవారం మల్లన్న బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. మహిళలు ఆలయ ఆవరణలో వంటలు వండి స్వామి వారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఒగ్గు కళాకారులతో పట్నాలు వేయించారు. శివసత్తులు పూనకాలతో ఆడిపాడారు. బీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకుడు జక్కు రాకేశ్ స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. రాకేశ్ వెంట నస్తూర్‌పల్లి సర్పంచ్ శేఖర్, నాయకులు దబ్బెట రాజేశ్, జక్కు శ్రావణ్ ఉన్నారు.

అంకితభావంతో పనిచేయాలి



మొగుళ్లపల్లి: మండలంలో పని చేస్తున్న ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని ఎంఈఓ ప్రభాకర్ అన్నారు. ఎంఆర్‌సీగా పని చేస్తున్న విష్ణుమూర్తి 2022 సంవత్సరంలో ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేయడంతో సోమవారం మండల కేంద్రంలో అతడిని ఎంఈఓ ప్రభాకర్, ఎస్‌జీటీయూ మండల శాఖ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. నేటి కాలంలో ఇలాంటి ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయడం అనందదాయకమని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల ఆఫీసర్ సారంగాపాణి, ఉపాధ్యాయులు ఎస్. రమేష్, నర్సింహాస్వామి, చంద్రకళ, సదానందం, విజేందర్, శ్రీనివాస్, రాజు, కిరణకుమార్ పాల్గొన్నారు.

పనులు ప్రారంభం



మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు మన ఊరు–మన బడి కార్యక్రమంలో రూ.28లక్షలతో మంజూరైన వంటగది, డైనింగ్‌హాల్ నిర్మాణ పనులను ఎంపీపీ యార సుజాతసంజీవరెడ్డి, జెడ్పీటీసీ జోరుక సదయ్య సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మారావు, తహసీల్దార్ సుమన్, ఎస్ఎంసీ చైర్మన్ సీరటి మహేందర్, ఎంపీటీసీలు వెంకటేశ్వర్‌రెడ్డి, వనితపున్నంచందర్ రావు, సొసైటీ చైర్మన్ నర్సింగరావు, పర్లపల్లి సర్పంచ్ జోరుక ప్రేమలత పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన నాయకులు



భూపాలపల్లి: కలెక్టర్ భవేష్ మిశ్రాను సోమవారం జిల్లా రైస్‌మిల్లర్ల సంఘం నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు కోరె రవి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన వెంట సంఘం ప్రధాన కార్యదర్శి పెండెం రేపాల్, ఉపాధ్యక్షుడు నడిపెల్లి ప్రశాంత్‌రావు, కార్యనిర్వాహక కార్యదర్శి వెంగల వినయ్‌కుమార్ ఉన్నారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

భూపాలపల్లి రూరల్: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని గృహ నిర్బంధం చేసి అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని యూత్ కాంగ్రెస్ నాయకుడు తోట రంజిత్ అన్నారు. రేవంత్‌రెడ్డి అరెస్టుకు నిరసనగా రంజిత్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ సెంటర్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పృథ్వీ, మహేష్, శ్రీకాంత్, ఉస్మాన్ పాల్గొన్నారు.

దీక్షను విజయవంతం చేయండి

చిట్యాల: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇళ్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వమే డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు నేడు (మంగళవారం) నిరసన దీక్ష చేస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, సోషల్ మీడియా నియోజక వర్గ కో ఆర్డినేటర్ మక్కెన కార్తీక్‌లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో తరలివచ్చి దీక్షను విజయవంతం చేయాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి



వెంకటాపురం(కె): పూజలు నిర్వహిస్తున్న భక్తులు



మంగపేట: పూజలు చేస్తున్న రిటైర్డ్ ఐజీ ప్రమోద్‌కుమార్



ఏటూరునాగారం: హారతి ఇస్తున్న అర్చకులు నాగేశ్వర్ రావుశర్మ

మంగపేట: రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి గాంచిన మల్లూరు గుట్టపై ఉన్న శ్రీ హేమాచల క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు. వైకుంఠ ఏకాదశి పర్వ దినాన్ని పురస్కరించుకుని ఆలయంలో స్వయంభువుగా వెలసిన లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల భక్తులు వేల సంఖ్యలో తరలి రావడంతో హేమచల క్షేత్రం పులకించింది. పవిత్ర చింతామణి జలపాతం వద్ద పుణ్యస్నానమాచరించి స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు గర్భగుడి ముందు గంటల తరబడి బారులుదీరారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయ అర్చకుడు పవన్‌కుమార్ ఆచార్యులు స్వామివారికి నూతన పట్టు వస్త్రాలు, పలు రకాల పుష్పాలతో అలంకరించి ఆగమ శాస్త్రం ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రిటైర్డ్ ఐజీ ప్రమోద్‌కుమార్ పూజలు

లక్ష్మీనర్సింహస్వామిని రిటైర్డ్ ఐజీ ప్రమోద్‌కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన వారికి ఆలయ అర్చకులు పవన్‌కుమార్ ఆచార్యులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా ఆయనకు స్వాగతం పలికారు. ఆయన వెంట నూగూరు వెంకటాపురం(కే) సీఐ శివప్రసాద్, మంగపేట ఎస్సై తాహెర్‌బాబా, రవికుమార్ ఉన్నారు.

ఏటూరునాగారం: మండల కేంద్రములోని శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో సోమవారం ముక్కోటి ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల 25 నిమిషాలకు ఉత్తర ద్వారదర్శనం కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ మోడెం రమేష్, ఆలయ ప్రధాన అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వరావుశర్మ వేద మంత్రాలతో ప్రారంభించారు. భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఉత్తర ద్వార దర్శనం ద్వారా కలిగే లాభాలను అర్చకులు మణిశర్మ వివరించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని చైర్మన్ మోడెం రమేష్, మాజీ చైర్మన్ పోగుల లక్ష్మినారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో అర్చకులు సూర్యనారాయణశర్మ, రాధాకృష్ణ శర్మ, రాధాశర్మ, బ్లాక్‌కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, బీజేపీ మండల అధ్యక్షుడు గండెపల్లి సత్యం, ఆలయ ఉపాధ్యక్షుడు గాడిచర్ల సాంబయ్య, ప్రధాన కార్యదర్శి చిత్తుబొత్తుల సదానందం, వేణుగోపాల్ లాహోటి, అలువాల శ్రీనివాస్ , బాల్య ప్రసాద్, పల్లా పవణ్, మోడెం చందు, నవీన్, బాలాజీ బ్రహ్మం, శశి, సంతోష్, వెలకంటి శ్రీనివాస్, కొండాయి చిన్ని, గడదాసు శివ పాల్గొన్నారు. అనంతరం అయ్యప్పస్వాములకు భిక్షను ఏర్పాటు చేశారు. స్వామి మాలధార భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుస్వామి పాపన్న, సత్యం పాల్గొన్నారు.

రామన్నగూడెంలో ప్రత్యేక పూజలు

మండలంలోని రామన్నగూడెంలోని శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అర్చనలను ఆలయ అర్చకులు పుల్లయ్య చారి నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ కారం పోషాలు, ఉపాధ్యక్షుడు బొల్లు ఆదినారాయణ, కార్యదర్శి ఇట్టం శంకర్, కోశాధికారి పల్ల కిరణ్, సర్పంచ్ దొడ్డ కృష్ణ, ఎంపీటీసీ సభ్యురాలు అల్లి సుమలత శ్రీనివాస్, గద్దం నర్సింహ్మయ్య, ఎగ్గడి కోటయ్య, శివనేని బుచ్చయ్య, ఎంపెల్లి ఇస్తారు, జనగాం మొండయ్య పాల్గొన్నారు.

రొయ్యూర్‌లో..

మండలంలోని రొయ్యూర్‌లో గ్రామంలోని రామాలయంలో ముక్కోటి ఏడాదశి పూజలు ప్రత్యేకంగా నిర్వహించారు. అర్చకుడు శ్రీకాంత్‌చారి ఆలయంలో దేవతామూర్తులకు పూజలు చేసి నైవేద్యాన్ని సమర్పించారు. ఆలయ చైర్మన్ కుర్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ అల్లంల చంటి యాదవ్, శ్రీను, అల్లంల మహేష్, చెన్న శ్రీనివాస్, మహిళలు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ముక్కోటి ఏకదశి వేడుకలు నిర్వహించారు. తెల్లవారు జామున ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఎస్ఆర్ఆర్ రంగరాజు, ఈఓ సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వామివారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.

వెంకటాపురం(ఎం): మండలంలోని పాలంపేట గ్రామంలోగల ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప దేవాలయంలో సోమవారం పర్యాటకులు, భక్తులతో సందడి నెలకొంది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు వేల మంది భక్తులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజరులు హరీష్ శర్మ, ఉమా శంకర్‌లు భక్తులకు పూజలు జరిపించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ చరిత్ర, విశిష్టతను టూరిజం గైడ్స్ వివరించగా ఆసక్తిగా విని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం రామప్ప సరస్సుకు చేరుకొని పర్యాటక శాఖ వారి బోట్లలో బోటింగ్ చేసి ఆహ్లాదంగా గడిపారు.



మంగపేట: స్వయంభు లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకుంటున్న భక్తులు



మంగపేట: అలంకరణలో లక్ష్మీనర్సింహస్వామి



ఏటూరునాగారం: రామాలయంలో అన్నదాన కార్యక్రమానికి హాజరైన భక్తులు



ఏటూరునాగారం: రామన్నగూడెంలో..

పెంచిన వేతనాలు చెల్లించాలి



నిరసన తెలుపుతున్న కార్మికులు

ములుగు రూరల్(గోవిందరావుపేట): వంట కార్మికులకు ప్రభుత్వం పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ నాయకుడు ఐలయ్య కోరారు. ఈ మేరకు సోమవారం గోవిందరావుపేట మండలంలోని పస్రా, మల్లంపల్లి పాఠశాలల్లో కార్మికులు నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలను అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల మెస్ చార్జీలను పెంచాలని, గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వం అందించాలని అన్నారు. కార్యక్రమంలో సమ్మక్క, కమల, భారతమ్మ, కొమురక్క, మణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

12 నుంచి కబడ్డీ పోటీలు

మంగపేట: మండలంలోని రాజుపేటలో ఈనెల 12 నుంచి 15 వరకు ఏడు మండలాల స్థాయి కబడ్డీ టోర్నమెంట్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రాజుపేట యూత్ కమిటీ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడా పోటీలను ఎమ్మెల్యే సీతక్క ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. ప్రథమ బహుమతిని సాధించిన జట్టుకు రూ.15,116 నగదు తోపాటు షీల్డు, ద్వితీయ బహుమతిని సాధించిన జట్టుకు రూ.10,116 నగదు, షీల్డును అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మంగపేట, ఏటూరునాగారం, తాడ్వాయి, వెంకటాపురం(కే), వాజేడు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా పినపాక, కరకగూడెం మండలాలకు చెందిన క్రీడా కారులు మాత్రమే పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. ఎంట్రీ ఫీజు రూ.400 చెల్లించి జట్టు పేరు నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 8333968778, 8331825883 నంబర్లను సంప్రదించాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఏటూరునాగారం: మండలంలోని ఆకులవారిఘణపురం ఫీడర్ పరిధిలోని చెట్ల కొమ్మలు తొలగించేందుకు నేడు(మంగళవారం) విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ అశోక్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందన్నారు.

విద్యార్థులకు టై, బెల్ట్‌లు అందజేత



టై, బెల్ట్‌లు అందజేస్తున్న సర్పంచ్ గరిగ లత

ములుగు రూరల్: మండలంలోని బరిగలానిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్‌లను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గరిగ లత మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యా బోధన చేయడమే కాకుండా పాఠశాల విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు సొంత డబ్బులతో విద్యార్థులకు టై, బెల్ట్, ఫొటో క్యాలెండర్‌లను అందించడం ఆనందంగా ఉందని అన్నారు. విద్యార్థులకు స్వంత ఖర్చులతో సహాయ సహకారాలు అందించిన ప్రధానోపాధ్యాయుడు కొత్తపల్లి పోషన్న, ఉపాధ్యాయుడు రతన్‌సింగ్‌లను అభినందించారు. విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యమని ప్రధానోపాధ్యాయుడు పోషన్న అన్నారు. కార్యక్రమంలో పాఠశాల తల్లితండ్రుల కమిటీ వైస్ చైర్మన్ సతిర, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చీరల పంపిణీ



చీరలను అందజేస్తున్న సర్పంచ్ రాధ

వెంకటాపురం(కె): మండల పరిధిలోని బోదాపురం గ్రామంలోని జీఎస్ఎస్ చర్చిలో సోమవారం పాస్టర్ లూకా ఆధ్వర్యంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ సహకారంతో చీరల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ రాధ చేతుల మీదుగా మహిళలకు చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇస్సాక్‌దయావతి, రుతమ్మ, జ్యోతి, విక్టోరియా, మహేష్, జెస్సికా తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వీరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

వెంకటాపురం(కె): కాంగ్రెస్ పార్టీతోనే ఏజెన్సీ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరామ్ నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం స్థానిక శివాలయం వద్ద నుంచి భారీ ర్యాలీ చేపట్టి కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ మైదానంలో సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరామ్ నాయక్, ఎమ్మెల్యే వీరయ్యలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ హయంలోనే పీసా చట్టం, అటవీ హక్కుల చట్టం తీసుకువచ్చినట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చి హామీలను నేటి వరకు అమలు చేయలేదని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే పోదెం వీరయ్య పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం పీఏసీఎస్ అధ్యక్షుడు చిడెం మోహనరావు, భద్రాచలం కాంగ్రెస్ పార్టీ నాయకుడు బుడగం శ్రీనివాస్, నల్లపు దుర్గ ప్రసాద్, కోమరం ధనలక్ష్మి, బుచ్చిబాబు, మన్నెం సునీల్, వెంకటాపురం వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, రామయ్య, ఎంపీటీసీలు గార్లపాటి రవి, సీత దేవి ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



ఎస్ఎస్ తాడ్వాయి: ఆర్థిక సాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

ఎస్ఎస్ తాడ్వాయి: మండల కేంద్రంలోని తాడ్వాయి గ్రామానికి చెందిన లైబ్రేరియన్ కోదండపాణి ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ఏటూరునాగారం గురుకులంలో 1993–94 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు పరామర్శించి రూ.22 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గురువు ఓంప్రభ్, తహసీల్దార్లు చందా నరేష్, సూర్యనారాయణ, పీజీ హెచ్ఎం పుల్సం శ్రీనివాస్, ఎంపీడీఓ కరన్ సింగ్, సర్పంచ్ ఈర్ప సునీల్, రోసా అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ పురుషోత్తం, వైస్ ప్రెసిడెంట్ కొమురం ప్రభాకర్, పూర్వ విద్యార్థులు సారంగపాణి, వెంకటేశ్వర్లు, రామారావు, ఈసం సమ్మయ్య, పీడీ ఆదినారాయణ, విక్రమ్, ముత్తయ్య, రామారావు, అడ్వకేట్ సాయిబాబు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ములుగు రూరల్: మండలంలోని కాశిందేవిపేట గ్రామానికి చెందిన అజ్మీరా రాజునాయక్ ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ పరామర్శించి రూ. రెండు వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట ఎంపీటీసీ దేవరనేని స్వామిరావు, అంకూష్, లియాకత్ అలి, మోహనరావు, భాస్కర్, అమర్‌సింగ్, సదయ్య తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ప్రచారాన్ని నమ్మొద్దు



మాట్లాడుతున్న మల్లయ్య

చిట్యాల: గ్రామాల్లోని నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలతో సొంత ఇంటి నిర్మాణం ఇస్తామని అప్లికేషన్స్ తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ బోగస్ ప్రచారాన్ని ప్రజలు ఎవరు నమ్మొద్దు అని బీఆర్ఎస్ చిట్యాల మండల అధ్యక్షుడు అరెపల్లి మల్లయ్య తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేస్తోందని అన్నారు. ఐదు లక్షల రూపాయలతో సొంత ఇంటి నిర్మాణం నిర్మిస్తాం అని ప్రజలను మభ్యపెడుతున్నరని, చిల్లర రాజకీయాలు చేసే కాంగ్రెస్‌ని ప్రజలు ఎవరు నమ్మరని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్ రావు, స్థానిక ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్, బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు చిలుముల రమణాచారి, పెరుమాండ్ల రవీందర్, సిరిపురం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు



అరెస్టు అయిన నాయకులు

ఏటూరునాగారం: అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇరుసవడ్ల వెంకన్న, మండల అధ్యక్షులు చిటమట రఘు అన్నారు. తెలంగాణాలో సర్పంచ్‌ల నిధులు, విధులు వారి సమస్యల కోసం కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద జరిగే ధర్నాకు వెళ్తున్న నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి సర్పంచుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. వారి కష్టాలను పట్టించుకునే వారే లేరన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే బిల్లులు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌస్, టౌన్ అధ్యక్షుడు సులేమాన్, జిల్లా మీడియా ఇన్‌చార్జ్ గద్దల నవీన్, టౌన్ యూత్ అధ్యక్షులు బండారి లక్కి, యూత్ మండల ఉపాధ్యక్షులు ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దు



మాట్లాడుతున్న ఎస్సై రాజ్‌కుమార్

మహదేవపూర్: గ్రామాల్లో అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దని ఎస్సై రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో సోమవారం కార్డన్‌సెర్చ్ నిర్వహించి గ్రామస్తులతో మాట్లాడారు. ఎవరైనా వ్యక్తులు కొత్తగా, అనుమానితంగా కనిపిస్తే వెంటనే పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలన్నారు. చట్టవ్యతిరేక సిద్ధాంతాలతో అడవిబాట పట్టిన మావోయిస్టులకు ఎవరూ సహకరించొద్దని అన్నారు. గ్రామాల్లోని యువత గుట్కా, అంబార్, మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఆయన వెంట సివిల్, సీఆర్‌పీఎఫ్ పోలీస్‌లు పాల్గొన్నారు.

చదవడం, రాయడం తప్పనిసరి

టేకుమట్ల(రేగొండ): ప్రతీ విద్యార్థికి చదవడం, రాయడం తప్పని సరిగా నేర్పించాలని రేగొండ మండల నోడల్ అధికారి మాలోతు చరణ్‌సింగ్ అన్నారు. ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యుమరసి ప్రోగ్రాం తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా సోమవారం రేగొండ మండలంలోని రామన్నగూడెంతండా ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు, సామార్థ్యాలను నిరంతరం మెరుగు పరుస్తూ టీచింగ్ లర్నింగ్ మెటీరియల్ ద్వారా విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సుచించారు. ప్రధానోపాధ్యాయుడు కామిడి సతీష్‌రెడ్డి, ఉపాధ్యాయులు వెంకన్న ఉన్నారు.

మహేష్ కుటుంబాన్ని ఆదుకుంటాం..

మహాముత్తారం: పోలీస్ ఈవెంట్స్‌లో పాల్గొని అస్వస్థతకు గురై మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన లింగమల్ల మహేష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. సోమవారం మహేష్ కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి నివాళులర్పించి ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేష్ మృతికి గల కారణాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాయం చేసి అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం మండలంలోని బోర్లగూడెం, పెగడపల్లి, పోలారం తదితర గ్రామాల్లోని ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. మధు వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కలవ్వచర్ల రాజు, మాజీ జెడ్పీటీసీ మండల రాజిరెడ్డి, రైతు సమితి అధ్యక్షుడు మార్క రాము, పీఏసీఎస్ చైర్మన్ శాంతకుమార్, ఎంపీటీసీ సురేష్, నాయకులు తదితరులు ఉన్నారు.